www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 3 మే 2024 8 పేజీలు
ఏలూరు పశ్చిమ గోదావరి

'పోస్టల్' ఓటుకు నోటు..!



ప్రలోభాలకు తెరలేపిన రాజకీయ పార్టీలు
పోస్టల్ ఓటుకు రూ.వెయ్యి నుంచి రూ.రెండు వేలు పంపిణీ
రెండు జిల్లాల్లో హోమ్ ఓటర్లు 2,065 మంది
ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగ ఓటర్లు 33 వేల మంది పైనే
నేటి నుంచి హోమ్ ఓటింగ్ ప్రక్రియ
4 నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రారంభం
పోస్టల్, హోమ్ ఓటర్లను తమవైపు తిప్పకునేందుకు వ్యూహాలు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఓటుకు నోటు కొనుగోలుకు రాజకీయ పార్టీలు తెరలేపాయి. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు ప్రధాన రాజకీయ పార్టీలైన వైసిపి, టిడిపి కూటమి అభ్యర్థులు ఒకరికొకరు పోటీ పడుతున్నారు. ఓటుకు రూ.వెయ్యి నుంచి రూ.రెండు వేలు ఇచ్చి ఓట్ల కొనుగోలుకు దిగిన పరిస్థితి కన్పిస్తోంది. దీనికోసం అభ్యర్థులు ప్రత్యేక టీములను సైతం ఏర్పాటు చేశారు. ఉద్యోగులతో సంబంధాలు కలిగిన నాయకులను బరిలోకి దింపి ఇప్పటికే ఫోన్లు చేయడం సైతం పూర్తి చేశారు. ఇప్పటికే 85 ఏళ్లు దాటిన వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు సంబంధించిన హోమ్ ఓటర్లకు పలుచోట్ల ఓటుకు రూ.వెయ్యి చొప్పున పంపిణీ చేసినట్లు తెలిసింది. ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే ఉద్యోగుల పోస్టల్ ఓటర్లకు ఓటుకు రూ.1500 నుంచి రూ.రెండువేల వరకూ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేసినట్లు సమాచారం. ఏలూరు జిల్లాలో 85 ఏళ్లునిండిన, ఇంటి నుంచి బయటికి వెళ్లలేని విభిన్నప్రతిభావంతులైన హోమ్ ఓటర్లు 914 మంది తమ ఓటు వేసేందుకు దరఖాస్తు చేసుకోగా, పశ్చిమగోదావరి జిల్లాలో 1,151 మంది ఉన్నారు. వీరంతా ఈ నెల మూడో తేదీ నుంచి ఏడో తేదీలోపు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. దీనికోసం ఏలూరు జిల్లాలో 55 బృందాలను, 'పశ్చిమ'లో 44 బృందాలను ఏర్పాటు చేశారు. హోమ్ ఓటర్లకు డబ్బు పంపిణీకి అభ్యర్థులు రంగంలోకి దిగిన పరిస్థితి ఉంది. ఇప్పటికే కొన్నిచోట్ల పంపకాలు పూర్తికాగా, మరికొన్నిచోట్ల శుక్రవారం పంపిణీ చేసేందుకు ప్రణాళికలు రచించినట్లు తెలిసింది. ఇక ఎన్నికల విధుల్లో పాల్గొంటూ పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసే ఉద్యోగులు ఏలూరు జిల్లాలో 18,465 మంది, పశ్చిమలో 15 వేల మందికిపైగా దరఖాస్తు చేసుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ఈ నెల నాలుగో తేదీ నుంచి ప్రారంభం కానుంది. పోస్టల్ ఓటింగ్ అత్యంత కీలకంగా మారనుండటంతో అభ్యర్థులు తమ సర్వశక్తులు ఒడ్డుతున్నారు. పోస్టల్ ఓటు వేసే ఉద్యోగులను తమవైపు తిప్పుకునేందుకు ఓటుకు నోటు పంపిణీకి దిగిన పరిస్థితి కనిపిస్తోంది. ఉద్యోగ ఓటర్లకు సైతం డబ్బులిచ్చి కొనుగోలు చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఉద్యోగులు వైసిపిపై వ్యతిరేకతతో ఉన్నారనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. ఈ ఎన్నికల్లో వైసిపి సిట్టింగ్ ..6లో

పింఛన్ కోసం.. పడిగాపులు..

నరసాపురంలో..

బ్యాంకుల్లో పండుటాకులకు తప్పని నిరీక్షణ
బ్యాంకు ఓచర్ రాయించుకునేందుకు తిప్పలు
మూతపడిన ఖాతాల పునరుద్ధరణకు అవస్థలు

ప్రజాశక్తి - నరసాపురం

సార్వత్రిక ఎన్నికల కోడ్ నేపథ్యంలో రెండో నెలలోనూ పింఛనుదారులకు తిప్పలు తప్పడం లేదు. గత నెలలో సచివాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసిన పింఛను దారులు బ్యాంకు ఖాతా పుస్తకాలు పట్టుకుని బ్యాంకులకు పరుగులు తీస్తున్నారు. అయితే సొమ్ము పడలేదని చెప్పడంతో సచివాలయాలకు వెళ్లి ఏ ఖాతాలో పడిందోనని తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. గతంలో ఎప్పుడో మూతపడిన ఖాతాలో పడిందని తెలుసుకుని ఆ బ్యాంకుకు వెళ్లి సిబ్బందిని బతిమలాడుతున్నారు. మళ్లీ ఖాతా పునరుద్ధరణకు బ్యాంకు మేనేజర్, డిప్యూటీ మేనేజర్ చుట్టూ ప్రదక్షిణలు తప్పడం లేదు. ఖాతా పునరుద్ధరణకు కనీసం మూడొందల నుంచి ఐదొందలు చెల్లించాలని చెబుతుండటంతో వృద్ధులు తలలు పట్టుకుంటున్నారు. ఓపక్క ఎండలు తీవ్రతతో తల్లడిల్లుతూ అష్టకష్టాలు పడి బ్యాంకులకు వస్తే ఖాతా పునరుద్ధరణకు సొమ్ము చెల్లించాలనడం దారుణమని లబోదిబోమంటున్నారు. ఏ ఖాతాలో సొమ్ము పడిందో తెలుసుకోవడమే పెద్ద పనిగా మారిందని వాపోతున్నారు. బ్యాంకులకు మరో గ్రామం, మండల కేంద్రాలకువ వెళ్లాల్సి రావడంతో ఆటోలకు పెద్దఎత్తున ఖర్చవుతుందని చెబుతున్నారు. పింఛన్‌దారులతో బ్యాంకులన్నీ కిటకిటలాడుతున్నాయి. సచివాలయ ఉద్యోగులు ద్వారా పాత పద్దతిలో ఇంటి వద్దే పెన్షన్ సొమ్ము పంపిణీ చేయాలని వృద్ధులు కోరుతున్నారు.



బుట్టాయగూడెంలో..

బుట్టాయగూడెం: పెన్షన్ సొమ్ము కోసం బ్యాంకుల చుట్టూ, బ్యాంక్ సర్వీస్ పాయింట్ల చుట్టూ, సచివాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఖాతాల్లో కనీస నిల్వ లేకపోవడంతో పెన్షన్ సొమ్ములో కనీసం వెయ్యి ఉంచి మిగిలిన సొమ్ము తీసుకోవాలని బ్యాంకు సిబ్బంది చెప్పడంతో ఈ నెల మందుల ఖర్చు ఎలా భరించాలని వాపోతున్నారు. బుట్టాయగూడెం మండలంలో మారుమూల గిరిజన ప్రాంతాలైన దండిపూడి, అలివేరు, ముంజులూరు, దొరమామిడి, చిన్నజీడిపూడి, కామవరం, పులిరామన్నగూడెం, సీతప్పగూడెం వంటి గ్రామాల వృద్ధులు తమ పెన్షన్ సొమ్ము కోసం బుట్టాయగూడెం, రెడ్డిగణపవరం, కన్నాపురం, దొండపూడిల్లోని బ్యాంకుల వద్ద పడిగాపులు పడుతున్నారు. బ్యాంకు వద్దకు వెళ్లి రావడానికే రెండొందల నుంచి మూడొందల వరకూ ఖర్చవుతుందని లబోదిబోమంటున్నారు.

ముసునూరు: పింఛన్ సొమ్ము తీసుకోవడానికి వెళ్తూ మార్గమధ్యంలో వృద్ధుడు ప్రమాదానికి గురైన ఘటన గురువారం ఉదయం ..6లో

కౌంటింగ్ ఏర్పాట్ల పరిశీలన

పరిశీలకులకు వివరించిన కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

వివరాలు తెలుపుతున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ప్రజాశక్తి - ఏలూరు

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఏలూరు జిల్లాలో ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్‌పి డి.మేరీప్రశాంతితో కలిసి జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు డాక్టర్ కృష్ణకాంత్ పాఠక్, ఎస్.ఎ.రామన్ గురువారం పరిశీలించారు. స్థానిక సిఆర్‌రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని వారు పరిశీలించారు. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని ఒక పార్లమెంట్, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ కేంద్రాల బ్లాక్‌లను పరిశీలించారు. కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలకులకు వివరించారు. స్ట్రాంగ్ రూమ్‌లతోపాటు కౌంటింగ్ హాలును పరిశీలించారు. కౌంటింగ్ హాలులో ఓట్ల లెక్కింపునకు అనువైన సౌకర్యాలు ఉన్నదీ, లేనిదీ పరిశీలించారు. స్ట్రాంగ్‌రూమ్‌ల పక్కనే ఓట్ల లెక్కింపు కేంద్రం ఉండేటట్లు జాగ్రత్తలు పాటించామని కలెక్టర్ వివరించారు. లెక్కింపు టేబుల్స్, పోలింగ్ ఏజెంట్లు వచ్చే మార్గం, చుట్టుపక్కల శాంతిభద్రతల పరిరక్షణ చర్యల గురించి కలెక్టర్ పరిశీలకులకు తెలిపారు. బస్సు రూట్లు, వాహన పార్కింగ్, పోలింగ్ సామగ్రిని తీసుకునే స్టాల్స్, బ్యాలెట్ బాక్సులు, ..6లో

డబ్బే ప్రధాన అస్త్రం..!
మధ్యపేజీల్లో..

ఉపాధ్యాయ ఉద్యమ ఊపిరి రామిరెడ్డి
8లో..

పగలు ఎండ.. రాత్రి మంచు
8లో..

ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

నేడు సిఎం పర్యటన సాగేదిలా

ప్రజాశక్తి - నరసాపురం

సిఎం జగన్ శుక్రవారం నరసాపురం రానున్నారు. ఉదయం 10.05 గంటలకు తాడేపల్లి నుంచి హెలికాప్టర్‌లో నరసాపురం బయల్దేరతారు. 10.35కు నరసాపురంలోని టైలర్ హైస్కూల్ గ్రౌండ్‌లోని హెలీప్యాడ్‌లో దిగుతారు. అనంతరం రోడ్డు మార్గం గుండా స్టీమర్ రోడ్డులోని కనకదుర్గమ్మ ఆర్చి వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభా స్థలికి 10.55 గంటలకు చేరుకుంటారు. 11 గంటల నుండి 11.45 వరకూ సిఎం జగన్ ప్రసంగిస్తారు. అనంతరం 11.50కు రోడ్డు మార్గం గుండా హెలీప్యాడ్ వద్దకు చేరుకుని 12.10 గంటలకు హెలికాప్టర్‌లో పల్నాడు జిల్లాలోని క్రోసూరు వెళ్తారు.

జగన్ పర్యటనను విజయవంతం చేయాలి

సిఎం జగన్ నరసాపురం పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్, ఎంఎల్‌ఎ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సభ నిర్వహణకు అవసరమైన ఇప్పటికే అన్ని ఏర్పాట్లూ పూర్తి చేశామన్నారు.

Format C-1

Declaration about criminal cases(As per judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **Kanumuru Raghu Rama Krishna Raju** S/o. KVS Suryanarayana Raju,D.No.4-50/2, Block -4, Ai Bhimavaram,Akividu Mandal, West Godavari Dist.Andhra Pradesh

Name of political party : **Telugu Desam Party**

Name of Election : ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY-2024

Name of constituency : No.60 UNDI Assembly Constituency

I Kanumuru Raghu Rama Krishna Raju, a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of cases(s)	Section(s) of Acts concerned and brief description of offences(s)
1	NOT APPLICABLE	FIR NO.707/2022 DATED 04/07/2022 BEFORE CYBERABAD P.S. TELANGANA	CRIMINAL PETITION FILED BEFORE HIGH COURT OF TELANGANA SEEKING QUASHING OF FIR WAS DISMISSED BY ORDER DT: 08-07-2022 THE SAID ORDER WAS APPEALED BEFORE THE SUPREME COURT BY WAY OF SLP (CRL) NO. 6545/2022. BY INTERIM ORDER DT: 22-08-22, SUPREME COURT DIRECTED THAT NO COERCIVE ACTION SHALL BE TAKEN IN CONNECTION WITH THE FIR. THE SLP IS CURRENTLY PENDING.	365, 332, 384, 323, 324, 342, 504, 506, 294 (B), R/W 34, 109 IPC ALLEGED VOLUNTARILY CAUSING HURT, WRONGFUL CONFINEMENT, CRIMINAL INTIMIDATION, EXTORTION AND KIDNAPPING WITH INTENT TO WRONGFULLY CONFINE A PERSON
2	NOT APPLICABLE	FIR NO.126/2022 DATED03/07/2022 BEFORE KALLA P.S. ANDHRA PRADESH	NO SUMMONS ISSUED TILL DATE	143, 120B, 188IPC, R/W 149 OF IPC ALLEGED UNLAWFUL ASSEMBLY AND CRIMINAL CONSPIRACY
3	NOT APPLICABLE	FIR NO.125/2022 DATED 03/07/2022 BEFORE PENUMANTRA P.S. ANDHRA PRADESH	HIGH COURT STAY PENDING VIDE CRLP NO.1427/2023	143, 147, 148, 153A, 341, 506, 435 R/W 511, 109 R/W, 149 IPC ALLEGED RIOTING CRIMINAL INTIMIDATION, WRONGFUL RESTRAINT BY WAY OF ABETMENT AND UNLAWFUL ASSEMBLY
4	CC NO 13861/2022 XI MM MANORANJAN COMPLEX, TSPSC BUILDING, HYDERABAD	NOT APPLICABLE	NOT APPLICABLE	SEC 200 OF CR.PC. R.W 138 AND 142 OF NI ACT AND 420 OF IPC AS AUTHORIZED SIGNATORY OF CHEQUE ISSUED BY IND BARATH POWER INFRA LIMITED ON ACCOUNT OF IND BARATH POWER (MADRAS) LIMITED IN WHICH MR. K RAGHU RAMA KRISHNA RAJU WAS A DIRECTOR
5	CC NO 9639/2022 XI MM MANORANJAN COMPLEX, TSPSC BUILDING, HYDERABAD	NOT APPLICABLE	NOT APPLICABLE	SEC 200 OF CRPC R.W. 138 AND 142 OF NI ACT AND 420 OF IPC AS AUTHORIZED SIGNATORY OF CHEQUE ISSUED BY IND BARATH ENERGY (UTKAL) LIMITED IN WHICH MR.K.RAGHURAMA KRISHNA RAJU WAS A DIRECTOR . PRESENTLY A-1 I.E. IND-BARATH ENERGY (UTKAL) LIMITED HAS BEEN ACQUIRED BY JSW ENERGY LIMITED PURSUANT TO THE RESOLUTION PLAN SUBMITTED UNDER IBC CODE 2016 AND APPROVED BY NCLT, HYDERABAD
6	CR NO.34/2022 47TH COURT, ADDL. CMM, ESPLANADE, MUMBAI	FIR NO.0040 DATED 27.01.2022 WITH ECONOMIC OFFENCE WING, GOREGAON POLICE STATION, THANE, MUMBAI	CRL.WP NO.2197/2022 WAS FILED BEFORE HIGH COURT OF BOMBAY FOR QUASHING OF THE FIR. BY INTERIM ORDER DT: 04.07.2022, THE HON'BLE COURT ACCEPTED THE STAND OF APP TO NOT ARREST IF PETITIONER APPEARS PURSUANT TO THE SUMMONS.	406, 409, 420 & 34 OF IPC 1860 ALLEGED NON-PAYMENT OF AGREEMENT AMOUNT OF RS.25 CRORES BY COMPANIES, IND BARATH POWER GENCOM LIMITED AND IND BARATH THERMAL POWER LIMITED, OF WHICH MR.RAGHURAMA KRISHNA RAJU WAS A DIRECTOR
7	NOT APPLICABLE	FIR NO.18/2022 DATED 13.01.2022 BEFORE CHINTALAPUDI P.S, ANDHRA PRADESH	CRLP NO.641/2022 FILED BEFORE HIGH COURT OF ANDHRA PRADESH SEEKING QUASHING OF FIR. BY INTERIM ORDER DT:14.12.2022, THE COURT DIRECTED STAY OF ALL FURTHER PROCEEDINGS PURSUANT TO REGISTRATION OF FIR.	153A, 500IPC, 3(1) (U) OF SCS STS (POA) ACT ON COMPLAINT ALLEGING THAT INTERVIEW GIVEN BY MR.K.RAGHURAMA KRISHNA RAJU IN ABN NEWS CHANNEL IS PROMOTING ENMITY AND ILL WILL BETWEEN TWO RELIGIONS, FIR REGISTERED FOR OFFENCE OF DEFAMATION AND PROMOTING ENMITY UNDER IPC AND SC ST POA ACT
8	NOT APPLICABLE	FIR NO.12/2021 DATED 14.05.2021 BEFORE C.I.D 2 P.S, MANGALAGIRI,ANDHRA PRADESH	CRIMINAL APPEAL NO.515 OF 2021 (ARISING OUT OF SLP (CRIMINAL) NO. 3785 OF 2021) FILED BEFORE HOM'BLE SUPREME COURT OF INDIA FOR SEEKING QUASHING OF FIR. BY ORDER DATED 21.05.2021 GRANTED BAIL BY WAY OF ENLARGEMENT.	124A, 153A, 505 R/W 120B IPC ALLEGED PUBLIC MISCHIEF, SEDITION, PROMOTING ENMITY BETWEEN GROUPS ON GROUNDS OF RELIGION AND CRIMINAL CONSPIRACY; ON THE BASIS OF SPEECH ON NEWS CHANNELS.
9	NOT APPLICABLE	RCBD1/2021/E/002 DATED 24.3.2021 BEFORE CBI, BSFB, NEW DELHI	CRL OP NO. 28726/2023 WAS FILED BEFORE HON'BLE HIGH COURT OF MADRAS SEEKING QUASHING OF THE FIR	120-B READ WITH 420, 467, 468, 471 OF IPC 1860 13(2) READ WITH 13(1) (D) OF PC ACT 1988 ALLEGED CRIMINAL CONSPIRACY, CHEATING, FORGERY OF VALUABLE SECURITY, FORGERY FOR THE PURPOSE OF CHEATING, USING FORGED DOCUMENTS AS GENUINE AND CRIMINAL MISCONDUCT BY PUBLIC SERVANT.
10	NOT APPLICABLE	FIR NO.32/2021 DATED 25.02.2021 BEFORE BHIMAVARAM 2 TOWN P.S, ANDHRA PRADESH	CRLP NO 1580/2021 FILED BEFORE HIGH COURT OF ANDHRA PRADESH SEEKING QUASHING OF FIR. BY INTERIM ORDER DATED 18.03.2021 THE COURT GRANTED INTERIM DIRECTION TO NOT TO TAKE ANY COERCIVE STEPS AGAINST PETITIONER.	420, 506 R/W 34 IPC & SEC 3(1)(R), 3(1) (S) AND 3 (2)(VA) OF SCS & STS (POA) AMENDMENT ACT 2015, ALLEGED CHEATING AND CRIMINAL INTIMIDATION AGAINST PERSON BELONGING TO SCHEDULED CASTE
11	NOT APPLICABLE	FIR NO.76/2021 DATED 25.02.2021 BEFORE PODURU P.S, ANDHRA PRADESH	CRLP NO 1578/2021 FILED BEFORE HIGH COURT OF ANDHRA PRADESH SEEKING QUASHING OF FIR. BY INTERIM ORDER DATED 18.03.2021 THE COURT GRANTED INTERIM DIRECTION TO NOT TO TAKE ANY COERCIVE STEPS AGAINST PETITIONER.	153 (A) IPC ALLEGED PROMOTING ENMITY BETWEEN DIFFERENT GROUPS ON RELIGION AND CASTE.
12	NOT APPLICABLE	FIR NO.69/2021 DATED 25.02.2021 BEFORE ACHANTA P.S., ANDHRA PRADESH	HIGH COURT STAY PENDING VIDE CRLP NO.1581/2023	153 (A) IPC ALLEGED PROMOTING ENMITY BETWEEN GROUPS ON GROUNDS OF RELIGION; BY SPEECH ON NEWS CHANNELS

మిగతా 3లో...

టిడిపి గెలుపునకు కృషి చేయాలి

టిడిపి నూజివీడు ఎంఎల్ పార్థసారథి

ముసునూరు: నూజివీడు కోటపై టిడిపి జెండా ఎగరాలంటే పేద, బడుగు, బలహీన వర్గాల వారు ఏకం కావాలని టిడిపి నూజివీడు నియోజకవర్గ ఎంఎల్ఎ పార్థసారథి అన్నారు. గురువారం నూజివీడు మండలం మీర్జాపురం గ్రామానికి చెందిన 200 కుటుంబాలు కొలుసు పార్థసారథి సమక్షంలో టిడిపిలో చేరారు.

'సరియం రామ్మోహన్‌ను గెలిపించాలి'

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పోలవరం నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి సరియం రామ్మోహన్‌ని గెలిపించాలని ఆ పార్టీ నాయకులు ధర్మల సురేష్ కోరారు. మంగయ్య పాలెం పంచాయతీ దండిపూడి గ్రామంలో న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో తగరం బాబురావు అధ్యక్షతన ఎన్నికల జనరల్ బాడీ జరిగింది. ఈ జనరల్ బాడీలో పాల్గొన్న పార్టీ నాయకులు ధర్మల సురేష్ మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గం అసెంబ్లీ స్థానానికి పార్టీ సరియం రామ్మోహన్‌ని పోటీలో ఉంచిందన్నారు. గెలిపించాలని కోరారు.

ప్రచార వాహనాలకు అనుమతి పత్రాలు అంటించాలి

ప్రజాశక్తి - కామవరపుకోట

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అన్ని పార్టీల అభ్యర్థులు ఏర్పాటు చేసుకున్న ప్రచార వాహనాల అనుమతి పత్రాలను వాహనాల అద్దాలపై అంటించాలని కామవరపుకోట చెక్‌పోస్ట్ ఎన్నికల అధికారి మహమ్మద్ మోహిద్దీన్ సూచించారు. వాహనాల అనుమతి పత్రాలను వాహన డ్రైవర్లు ఫోన్లో చూపిస్తున్నారని, అలాకాకుండా వాహనాలకు అంటించాలని, లేనిచో చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

నూజివీడు రూరల్: మండలంలోని తుక్కులూరు గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ కార్మికులకు గురువారం ప్రభుత్వం సరఫరా చేసిన ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం జ్యోతి పాల్గొన్నారు.

పోలవరం పునరావాస బాధ్యత కేంద్రానిదే

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి

ఏలూరు అర్బన్: పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, నిర్వాసితుల పునరావాసం, పరిహార బాధ్యత పూర్తిగా కేంద్ర ప్రభుత్వానిదే అని సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి ఒక ప్రకటనలో తెలిపారు. విభజన చట్టం ప్రకారం పోలవరం జాతీయ ప్రాజెక్టు కనుక దాని నిర్మాణ బాధ్యత సంపూర్ణంగా కేంద్ర ప్రభుత్వానిదేనని గుర్తు చేశారు. నిర్వాసితుల పునరావాసం, పరిహారం నిమిత్తం రాష్ట్ర ప్రజలపై సెస్ విధిస్తామని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రతిపాదించడం గర్హనీయమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి చట్టప్రకారం ఈ రాష్ట్రానికి రావాల్సిన హక్కులను సాధించుకోవాల్సిందిపోయి వారికి సాష్టాంగపడడం దారుణమని విమర్శించారు. గత పదేళ్ళుగా అటు టిడిపి, ఇటు వైసిపి రెండు ప్రభుత్వాలూ డ్యామ్ నిర్మాణం గురించి తప్ప నిర్వాసితులను పూర్తిగా గాలికొదిలేశాయని విమర్శించారు. డ్యామ్ నిర్మాణం సైతం ప్రమాదంలో పడిందని, డబ్బంతా కాంట్రాక్టర్లకు కట్టబెట్టారని, వరదలొస్తే గ్రామాలకు గ్రామాలు గోదాట్లో నెలలు తరబడి మునిగిపోయిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమయంలో తొలుత నిర్వాసితులకు పూర్తిస్థాయి పరిహారం చెల్లించి, పునరావాసం కల్పించాకే ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర ప్రజలందరి డిమాండ్‌గా ఉందని తెలిపారు. తమ సర్వస్వాన్ని పోలవరం ప్రాజెక్టు కోసం త్యాగం చేస్తున్న నిర్వాసితులకు చెల్లించాల్సిన పరిహారాన్ని బిచ్చమెత్తి (క్రౌడ్ ఫండింగ్) సేకరిస్తామని పవన్ కళ్యాణ్ చెప్పడం సిగ్గుచేటని పేర్కొన్నారు. పోలవరం నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ చట్టం (2013) ప్రకారం అన్ని సౌకర్యాలతో పునరావాసం కల్పించాకే ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టం, ఇచ్చిన హామీల అమలు కోసం రాష్ట్రంలోని అన్ని పార్టీలూ కృషి చేయడం కనీస బాధ్యత అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల నుండి సెస్ వసూలు చేస్తాం, బిచ్చమెత్తి పరిహారం చెల్లిస్తాం అన్న జనసేన అధినేత ప్రతిపాదనను ప్రజలు నిర్ద్వందంగా తిరస్కరించాలని కోరారు. ఈ విషయమై టిడిపి, వైసిపి తమ వైఖరులు వెల్లడించాలని డిమాండ్ చేశారు. నిర్వాసితుల పక్షాన మరింత పట్టుదలగా సిపిఎం కృషి కొనసాగిస్తుందని తెలిపారు.

సిపిఎం నాయకులు ఆదాము మృతి

సిపిఎం, ప్రజాసంఘాలు సంతాపం

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం టౌన్

సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు, మండల కార్యదర్శి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మానుకొండ జీవరత్నం తండ్రి మానుకొండ ఆదామ్ గురువారం తీవ్ర అనారోగ్యంతో మృతిచెందారు. ఆయనకు నలుగురు సంతానం, భార్య ఇంతకుముందే మరణించారు. ఆదాము సంవత్సరన్నర కాలంగా తీవ్ర అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారు. పంగిడిగూడెంలో సీలింగు, అసైన్డ్ భూముల పోరాటాలలో చురుకైనపాత్ర వహించారని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి అన్నారు. పంగిడిగూడెంలో ఎర్రజెండాను స్థాపించడంలోనూ, సిపిఎం తొలి శాఖా సభ్యుడుగాను పనిచేశారన్నారు. ఆయన కుమారుడు జీవరత్నాన్ని సిపిఎం పూర్తికాలం కార్యకర్తగా, భూపోరాటాల నిర్వహణకు సంపూర్ణ సహకారం, ప్రోత్సాహం అందించారన్నారు. ఆయన మృతి బాధాకరమన్నారు. ఆయన భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రవి వెంట వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.దానియేలు, గ్రామసభ్యులు తదితరులు ఉన్నారు. ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారిలో పట్టణ కన్వీనర్ పి.సూర్యారావు, జిల్లాకమిటీ సభ్యులు తెల్లం దుర్గారావు, మండల కమిటీ సభ్యులు జి.సూర్యకిరణ్, అందుగుల ప్రభాకర్, బొడ్డు రాంబాబు పట్టణ నాయకులు సిహెచ్.మాణిక్యాలరావు, వి.గోపి, షేక్.మాబు ఉన్నారు.

పవన్ కళ్యాణ్ సభను విజయవంతం చేయాలి

ముదినేపల్లి: కైకలూరులో ఈనెల 3వ తేదీ శుక్రవారం జరగనున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సభను విజయవంతం చేయాలని జనసేన మండల అధ్యక్షులు వీరంకి వెంకటేశ్వరరావు కోరారు.

నేరాలు - ఘోరాలు

చెరువులో జారిపడి బాలుడు మృతి

ఇరగవరం: ఇరగవరం చెరువులో జారిపడి బాలుడు మృతి చెందిన ఘటన గురువారం చోటుచేసుకుంది. పశ్చిమ గోదావరి జిల్లా ఇరగవరం మండలం గోటేరు గ్రామానికి చెందిన రెడ్డిమిల్లి ప్రసాద్, నిర్మల దంపతుల కుమారుడు రెడ్డిమిల్లి రక్షిత రాజు(9), అతని స్నేహితుడు మురాల మహేంద్ర ఇరగవరం పంచాయతీ వద్ద వున్న చెరువులోకి తామర పువ్వులు కోయడానికి దిగారు. ఈక్రమంలో రక్షిత రాజు కాలు జారి చెరువులో పడిపోయాడు. అది గమనించి రక్షించే ప్రయత్నం చేసిన మురాల మహేంద్ర కుడా జారిపోతూ కేకలు వేయగా స్థానికులు అందించిన కర్ర సహాయంతో ప్రాణాలు కాపాడుకున్నాడు. ఈ దుర్ఘటనలో రక్షిత రాజు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వినియోగదారుల శాఖామంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఘటనా స్థలానికి చేరుకుని అధికారుల సమన్వయంతో మృతదేహాన్ని వెలికితీసే కార్యక్రమం పర్యవేక్షించారు. పోలీసులు, ఫైర్ సిబ్బంది, గజ ఈతగాళ్ళు తీవ్ర ప్రయత్నం చేసి ఎట్టకేలకు మృతదేహాన్ని వెలుపలకు తీసి, పోస్టుమార్టం నిమిత్తం తణుకు ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి ప్రసాద్ దుబాయ్‌లో వుండగా, తల్లి నిర్మల కన్నీటి పర్యంతమయ్యారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి

రాజమండ్రి ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి చెంది, భవిష్యత్ బాగుంటుందని కాంగ్రెస్ రాజమండ్రి ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు అన్నారు. ద్వారకాతిరుమలలో కాంగ్రెస్ రాజమండ్రి ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు, కాంగ్రెస్ గోపాలపురం నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి మార్టిన్ లూథర్, స్థానిక కాంగ్రెస్ నాయకులు పుప్పాల మురళీధర్ ఇంటి వద్ద ప్రెస్ మీట్ నిర్వహించారు. అనంతరం ఎస్‌సి కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకూ కాంగ్రెస్ గ్యారంటీలను వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ బిజెపి, వైసిపి, టిడిపి అరాచక పాలనను ప్రజలకు వివరించారు. తమను గెలిపిస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి జ్యేష్ఠ సతీష్ బాబు, పిసిసి ఉపాధ్యక్షులు కొత్తూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

2తరువాయి...

13	NOT APPLICABLE	FIR NO.66/2021 DATED 25.02.2021 BEFORE PENUGONDA P.S. ANDHRA PRADESH	HIGH COURT STAY PENDING VIDE CRLP NO.1579/2023	153 (A) IPC ALLEGED PROMOTING ENMITY BETWEEN GROUPS ON GROUNDS OF RELIGION AND CASTE AND CAUSING BREACH TO THE TRANQUILITY OF THE PUBLIC IN THE SOCIETY
14	NOT APPLICABLE	FIR NO.50/2021 DATED 25.02.2021 BEFORE PENUMANTRA P.S. ANDHRA PRADESH	HIGH COURT STAY PENDING VIDE CRLP NO.1577/2021	153 (A) IPC ALLEGED PROMOTING ENMITY BETWEEN GROUPS ON GROUNDS OF RELIGIOUS GROUPS AND CASTES BY THIS WORDS
15	NOT APPLICABLE	FIR NO.38/2021 DATED 25.02.2021 BEFORE NARASAPURAM RURAL P.S. ANDHRA PRADESH	CRLP NO 1576/2021 FILED BEFORE HIGH COURT OF ANDHRA PRADESH SEEKING QUASHING OF FIR. BY INTERIM ORDER DATED 18.03.2021 THE COURT GRANTED INTERIM DIRECTION TO NOT TO TAKE ANY COERCIVE STEPS AGAINST PETITIONER.	153-A, 295-A, 298, 505(2) OF IPC & SEC 67 OF THE INFORMATION TECHNOLOGY ACT ALLEGED PROMOTING ENMITY BETWEEN GROUPS ON GROUNDS OF RELIGION AND ACTS TO OUTRAGE RELIGIOUS FEELINGS
16	NOT APPLICABLE	RCBD1/2020/E/0006 DATED 06.10.2020 BEFORE CBI, BSFB, NEW DELHI	CHALLENGING THE CRIMINAL PROCEEDINGS. WRIT PETITION WAS FILED AND AGAINST THE ORDER DATED 06.12.2021 PASSED BY HIGH COURT, SLP WAS PREFERED BY WAY OF INTERIM ORDER DT: 30.09.2022, HON'BLE SUPREME COURT DIRECTED CBI NOT TO PROCEED FURTHER IN THE MATTER FOR THE TIME BEING.	120-B & 420 OF IPC, 1860; 13(2) READ WITH 13(1) (D) OF PC ACT, 1988 ALLEGED CRIMINAL CONSPIRACY, CHEATING AND CRIMINAL MISCONDUCT BY UNKNOW PUBLIC SERVANTS.
17	NOT APPLICABLE	FIR NO.151/2020 DATED 29.08.2020 BEFORE PODURU P.S. ANDHRA PRADESH	CRLP NO 1873/2021 FILED BEFORE HIGH COURT OF ANDHRA PRADESH SEEKING QUASHING OF FIR. BY INTERIM ORDER DATED 24.03.2021 THE COURT GRANTED STAY OF ALL FURTHER INVESTIGATION.	U/S 500, 505(1) ipc & SEC 156 (3) CRPC ALLEGED DEFAMATION, PUBLIC MISCHIEF AND RIOTING
18	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE	190(1) CRPC FOR THE OFFENCE, PUNISHABLE UNDER SECTIONS 500 AND 505(1) IPC ALLEGED CORRUPTION, ALLEGATIONS LEVELLED AGAINST COMPLAINANT AND HIS SON AND ABUSING THE COMPLAINANT AND OTHER MEMBER(S) OF LEGISLATIVE ASSEMBLY OF TADEPALLIGUDEM, TANUKU, BHIMAVARAM AND NARASAPURAM AND TO PROMOTE ENMITY BETWEEN THE DIFFERENT CASTES AND SECTIONS OF PEOPLE
19	NOT APPLICABLE	RCBD1/2019/E/0003 DATED 29.04.2019 BEFORE CBI, BSFB, NEW DELHI	NOT APPLICABLE	420,406 & 120-B OF IPC 1860 ALLEGED CHEATING, CRIMINAL BREACH OF TRUST AND CRIMINAL CONSPIRACY

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum punishment Imposed
1	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE

Sd/- Kanumuru Raghu Rama Krishna Raju

No.60 Undi Assembly TDP Contesting Candidate

టిడిపి కూటమి మేనిఫెస్టోకు విశేష స్పందన

మాజీ ఎంఎల్ఎ, తణుకు టిడిపి అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణ

ప్రజాశక్తి - తణుకురూరల్

టిడిపి కూటమి మేనిఫెస్టోకు విశేష స్పందన లభిస్తోందని మాజీ ఎంఎల్ఎ, టిడిపి తణుకు అభ్యర్థి ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. గురువారం తణుకు పట్టణం 12వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ ఇంటింటికీ వెళ్లి కూటమికి మద్దతివ్వాలని అభ్యర్థించారు. పట్టణంలో చక్కని స్పందన లభిస్తుందన్నారు. తణుకు చరిత్రలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి తాను ఎంఎల్ఎగా ఉన్న 2014-19 మధ్యలోనే జరిగిందని, ఆ తర్వాత ప్రగతి అనేది ఎక్కడికక్కడ స్తంభించిందని ప్రజలే స్పష్టంగా చెబుతున్నారన్నారు. గత ఐదేళ్లలో అభివృద్ధి అడ్రస్ లేదని, అవినీతి, అరాచకం మాత్రమే కనిపిస్తున్నాయని వాపోతున్నారన్నారు. బిసిలకు రక్షణ చట్టం తేవడంతోపాటు 50 సంవత్సరాలకే పెన్షన్ కల్పించడం గొప్ప పరిణామమన్నారు. పింఛన్ సొమ్మును రూ.4 వేలకు పెంచడంతోపాటు ప్రతి ఇంటికీ పంపిస్తారన్నారు. పింఛన్ల పంపిణీలో వైసిపి దుష్ప్రచారాన్ని నమ్మొద్దని కోరారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటుగా మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ కచ్చితంగా ఇస్తామని హామీ ఇచ్చారు. ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ సమర్ధవంతంగా అమలు చేస్తామని, మైనార్టీ సోదరులకు సంక్షేమ ఫలాలు అందిస్తామని అన్నారు. అనంతరం రోడ్డుషో నిర్వహిస్తూ తణుకు మండలం ముద్దాపురం, కోనాల గ్రామాల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కలగర వెంకటకృష్ణ, ప్రధాన కార్యదర్శి బట్టవల్లి నాగరాజు, లక్ష్మీ, పెండింటి దుర్గారావు, ఆదిలక్ష్మీ, ఉమ్మడి వెంకటేశ్వరరావు, తామరపు సత్యనారాయణ, బూరుగుపల్లి రమేష్, వల్లభనేని వీరాస్వామి, ముళ్ళపూడి శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న ఆరిమిల్లి రాధాకృష్ణ

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి

టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి రఘురామకృష్ణంరాజు - వైసిపి నుంచి టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి - కాళ్ల

రాష్ట్రాభివృద్ధి టిడిపి కూటమితోనే సాధ్యమని ఉండి ఎంఎల్ఎ అభ్యర్థి కనుమూరి రఘురామకృష్ణంరాజు అన్నారు. గురువారం పెదఅమిరంలో ఆయన సమక్షంలో పెదఅమిరం సర్పంచి డొక్కు సోమేశ్వరరావు, వేంపాడు ఉప సర్పంచి వేగేశ్న ఆర్‌విఎస్ సత్యనారాయణరాజు (సుమన్) వైసిపి నుంచి టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా రఘురామకృష్ణంరాజు మాట్లాడుతూ టిడిపి కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి విజ్జేశ్వరం వాటర్ గ్రిడ్ నుండి రక్షిత మంచినీటి పథకాన్ని త్వరలో ప్రతి గ్రామానికీ అందుబాటులోకి తీసుకొస్తానన్నారు. విద్యుత్ కోతల నివారణతోపాటు లోఓల్టేజీ సమస్య తలెత్తకుండా ఉండేలా సబ్‌స్టేషన్ల నిర్మాణం, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉండి ఎంఎల్ఎ మంతెన రామరాజు, నేతలు వేగేశ్న కాశీవిశ్వేశ్వరరాజు (అభిరుచి కాశీ), వేగేశ్న సూర్యనారాయణరాజు, కరారి నరసింహరాజు, ముదుండి వెంకట్రాజు పాల్గొన్నారు.


పెదఅమిరంలో రఘురామకృష్ణంరాజు సమక్షంలో టిడిపిలో చేరిన సర్పంచి డొక్కు సోమేశ్వరరావు

పతి తరఫున సతి ప్రచారం

పలు గ్రామాల్లో రఘురామకృష్ణంరాజు సతీమణి రమాదేవి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కోలనపల్లె, కాళ్లకూరు, జువ్వలపాలెం, ఏలూరుపాడు గ్రామాల్లో ప్రచారం సాగింది.

పేదలకు అండగా నిలిచేది వైసిపి

నరసాపురం ఎంపీ అభ్యర్థి ఉమాబాల

ప్రజాశక్తి - అత్తిలి

పేదల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా ప్రతినిత్యం ప్రజలకు అండగా నిలబడే వైసిపిని గెలిపించాలని వైసిపి నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల ఓటర్లను కోరారు. గురువారం వైసిపి తణుకు ఎంఎల్ఎ అభ్యర్థి కారుమూరి నాగేశ్వరరావుతో అత్తిలి మండలంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో ఉమాబాల పాల్గొన్నారు. మంచిలి, ఆరవల్లి, స్కిన్నేరపురం, దంతుపల్లి, ఉనికిలి, లక్ష్మీనారాయణ పురం, ఈడూరు, కంచుమర్రు, కొమ్మర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉమాబాల మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా జగనన్న ప్రభుత్వంలో పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించి పేద కుటుంబాలకు ఆర్థికంగా చేదోడు అందించారన్నారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్న లక్ష్యంతో నాడు-నేడు పేరుతో ప్రతి పాఠశాలనూ అభివృద్ధి చేశారని తెలిపారు. చంద్రబాబు ప్రభుత్వంలో కార్పొరేట్ శక్తులకే పనులు జరిగేవని, జగనన్న పేదల పనులకు ఆటంకం కలగకుండా ఉండేందుకు వాలంటరీ వ్యవస్థను తీసుకొచ్చి ఏ సంక్షేమ పథకం అయినా ఏ సమస్య వచ్చినా వాలంటరీ ద్వారా వారి ఇంటికొచ్చి ఆ సమస్యలను పరిష్కరించేవారన్నారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. నరసాపురం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంచార జాతుల రాష్ట్ర అధ్యక్షులు పెంద్ర వీరన్న, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న ఉమాబాల, కారుమూరి

డబ్బే ప్రధాన అస్త్రం..!

ప్రధాన పార్టీ అభ్యర్థి కొత్త ఎత్తుగడ

ఓటర్లతోపాటు ప్రభావిత శక్తులకు విచ్చలవిడిగా సొమ్ము పంపిణీ

ప్రజాశక్తి - వీరవాసరం

గతంలో ఎన్నడూ లేని విధంగా గెలుపే ధ్యేయంగా డబ్బే అస్త్రంగా భీమవరం నియోజకవర్గంలో ఒక ప్రధాన పార్టీ అభ్యర్థి ముందుకు సాగుతుండటం అందిరినీ విస్మయపరుస్తోంది. ఓటర్లకు పోలింగ్‌కు ముందు నోట్ల పంపిణీ సర్వసాధారణమైంది. అయితే ఈసారి దానికి భిన్నంగా సదరు అభ్యర్థి అన్ని సామాజిక తరగతుల నాయకులకు, స్వయం సహాయక సంఘాలకు, స్థానిక ప్రజాప్రతినిధులకు, పార్టీ నాయకులకు, క్రియాశీల కార్యకర్తలకు స్థాయిని బట్టి సొమ్ము ముట్టజెబుతున్నట్లు తెలుస్తోంది. తన పార్టీ కార్యకర్తలకు రూ.ఐదు వేల నుండి రూ.పది వేల వరకూ, స్వయం సహాయక సంఘాలకు ఒక సభ్యురాలికి రూ.వెయ్యి, అదే యానిమేటర్‌కు రూ.25 వేలు, చీర ముట్టుజెప్పినట్లు స్థానికులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. అదే స్థానిక ప్రజాప్రతినిధులకైతే ఎంపిటిసికి రూ.50 వేలు, సర్పంచికి రూ.లక్ష చొప్పున ముట్టజెప్పినట్లు ప్రచారం సాగుతోంది. ఎన్నికల ఖర్చుపై ఇసి నిఘా ఉండడంతో అభ్యర్థులు కొత్త ఎత్తుగడలతో సమీకరణలు చేస్తున్నారు. ఇప్పటికే ఆత్మీయ సమావేశాల పేరుతో పార్టీ కార్యకర్తలకు, వివిధ తరగతుల ప్రజలకు చేరువవ్వాలనే ఉద్దేశంతో జనసేన, వైసిపి అభ్యర్థులు సమావేశాలు నిర్వహించారు. అయితే సమావేశాలతో పని జరగదని, ఎలాగైనా పోలింగ్ నాటి వరకు తన ప్రత్యర్థిపై తనదే పైచేయిగా ఉండాలని సదరు నేత ఆలోచనతో కిందిస్థాయి శ్రేణులు ఓటర్లను తమవైపు తిప్పుకునేలా మంతనాలు సాగిస్తున్నారు. అవసరమైన వారికి డబ్బు అందజేసి ప్రలోభానికి గురిచేస్తున్నారు. దీంతో తమ ప్రత్యర్థి పార్టీకి చెందిన ప్రత్యర్థి అందుకు దీటుగా డబ్బు అందజేస్తారా, లేదా అనే చర్చ మండలంలో పెద్దఎత్తున సాగుతోంది. ఉమ్మడి కావడంతో డబ్బు ఖర్చు చేయకపోయినా గెలుపు మనదే అనే ధీమాతో సదరు అభ్యర్థి తన పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తున్నట్లు సమాచారం.

సీతారామపురం నార్త్‌లో నాయకర్ ప్రచారం

ప్రజాశక్తి - నరసాపురం

మండలంలోని సీతారామపురం నార్త్ గ్రామంలో 'మనం కోసం మనం నాయకర్' కార్యక్రమం నిర్వహించారు. జనసేన ఎంఎల్ఎ అభ్యర్థి బొమ్మిడి నాయకర్ ప్రచారం చేపట్టారు. మాజీ ఎంఎల్ఎ బండారు మాధవ నాయుడు, టిడిపి ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కొవ్వలి రామ్మోహన్ నాయుడు, జనసేన రాష్ట్ర కార్యదర్శి చాంగటి మురళీకృష ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో చినమిల్లి సత్యనారాయణ, కలవకొలను తాతాజీ, ఆకన చంద్రశేఖర్, బందెల రవీంద్ర పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న నాయకర్

హోం ఓటింగ్‌కు ఆరు బృందాలు : జెసి

ప్రజాశక్తి - దెందులూరు

దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో హోమ్ ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్న 95 మంది తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఆరు బృందాలను ఏర్పాటు చేసినట్లు రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి తెలిపారు. ఫారం 12 డిలో అర్జీ చేసుకున్న 95 మందికి హోం ఓటింగ్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. మే 3 నుంచి ఏడో తేదీ వరకూ అర్జీ చేసుకున్న వారి ఇంటి వద్దకెళ్లి ఓటు వేసుకునే సౌకర్యం కల్పిస్తారన్నారు. అలాగే ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి ఫెసిలిటీ సెంటర్ సిఆర్ఆర్ మహిళా కళాశాల, పీజీ బ్లాక్, వట్లూరు నాలుగు, ఐదు తేదీల్లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బృందాలుగా వారు వెళ్లే తేదీ హోమ్ ఓటింగ్‌కు అర్జీ చేసుకున్న వారికి ముందే తెలియజేస్తారన్నారు. ఈ ఓటింగ్‌కు ఫారం 12లో అర్జీ చేసుకున్న వారికి ఇంటి వద్దే ఓటు వేసుకునే సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. అర్జీ చేసుకున్న వారు గుర్తింపు కార్డు కలిగి ఉండాలన్నారు. దెందులూరు నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటీ సెంటర్ సిఆర్ఆర్ మహిళా కళాశాల, పీజీ బ్లాక్, వట్లూరులో ఈ నెల నాలుగు, ఐదు తేదీల్లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

నేడే హోమ్ ఓటింగ్

ప్రజాశక్తి - పెనుమంట్ర

ఈ నెల 3వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మండలంలో హోమ్ ఓటింగ్ చేపడుతున్నట్లు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఎంపిడిఒ పి.పద్మజ తెలిపారు. మండలంలో ఎలక్షన్ కమిషన్ ద్వారా గుర్తించిన 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు 16 మందికి శుక్రవారం వారి ఇంటి వద్దే హోమ్ ఓటింగ్ నిర్వహించనున్నట్లు వివరించారు. మండలంలోని గ్రామాల వారీగా మార్టేరులో 6, నెలమూరులో 2, పొలమూరులో 1, మాముడూరులో 2, నత్తారామేశ్వరంలో 1, సోమరాజు ఇలింద్రపర్రులో 1, మల్లిపూడిలో 1, వెలగలవారిపాలెంలో 1, జుత్తిగలో 1 చొప్పున ఓటింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనికి పోలింగ్ అధికారిగా తాను, అదనపు పోలింగ్ అధికారిగా సిహెచ్‌వి.నరేంద్ర వ్యవహరిస్తారని చెప్పారు.

ఇబ్బందులు పోవాలంటే కాంగ్రెస్ రావాలి

కాంగ్రెస్ నరసాపురం అసెంబ్లీ అభ్యర్థి బుజ్జి

ప్రజాశక్తి - నరసాపురం

ప్రజలు ఇబ్బందులు పోవాలంటే కాంగ్రెస్ గెలవాలని కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి కానూరి ఉదయ భాస్కరకృష్ణ ప్రసాద్ (బుజ్జి) అన్నారు. గురువారం పట్టణంలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మేదర్ల వంతెన వద్ద వ్యాన్ల స్టాండులో డ్రైవర్లతో మాట్లాడారు. వారి ఇబ్బందులను అడిగి తెలుసుకుని మాట్లాడారు. కరోనా తర్వాత ప్రజల ఆరోగ్య, ఆర్థిక ఇబ్బందులు పెరిగాయన్నారు. బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి చేసిన అన్యాయం ఇంతా అంతా కాదన్నారు. ప్రత్యేక హోదా రావాలంటే కాంగ్రెస్ రావాలన్నారు. యువత ఉద్యోగాలు లేకుండా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆక్వా రైతులు వరుస నష్టాలతో అల్లాడిపోతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే ఆక్వా రైతులను ఆదుకుంటుందని తెలిపారు. హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో న్యాయవాది పోలిశెట్టి బాబ్జి, గుబ్బల కృష్ణారావు, చేగొండి బాలాజీ, అమర్, మాణిక్యాలరావు, మృత్యుంజయ, కొప్పర్తి కృష్ణమూర్తి, పోతురాజు రాజు, మూస్కూడి సాల్మన్, సోడదాసి శ్రీధర్ పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న బుజ్జి

కల్లుగీత కార్మికునిగా నిమ్మల

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

టిడిపి పాలకొల్లు ఎంఎల్ఎ అభ్యర్థి నిమ్మల రామానాయుడు గురువారం వినూత్న రీతిలో ప్రచారం నిర్వహించారు. 'మన పాలకొల్లు మన రామానాయుడు' ఇంటింటి పాదయాత్రలో భాగంగా 69వ రోజు పాలకొల్లు మండలం వరిధనం, పెద్ద మామిడిపల్లి, కొత్తపేట, దిగమర్రు గ్రామాల్లో సైకిల్‌పై ఇంటింటికి వెళ్లి తనను మరోసారి ఆశీర్వదించి గెలిపించాలంటూ ప్రజలను అభ్యర్థించారు. ప్రచారంలో గీత కార్మికునిగా అవతారం ఎత్తి మోకు కట్టుకుని సైకిల్‌కు కల్లు బిందె తగిలించుకొని ఉత్సాహంగా ఇంటింటికి తిరిగారు. మా కష్టాల్లో అండగా నిలిచే మీకే మా ఓటు అంటూ దీవెనలు అందించారు. గ్రామాల్లో సాగిన యాత్ర పొడవునా ప్రజలను, పనులు చేస్తున్న కార్మికులను, మహిళలను పలకరిస్తూ సమస్యలు తెలుసుకుంటూ రాబోయే మన ప్రభుత్వంలో తీర్చే బాధ్యత తనదంటూ భరోసా ఇచ్చారు. పలుచోట్ల గీత కార్మికులతో ముచ్చటిస్తూ రాబోయే మన ప్రభుత్వంలో ఆదరణ పథకం కింద పనిముట్లు అందజేయడంతో పాటు బిసిలకు 50 సంవత్సరాలకే రూ.4000 పెన్షన్, 10 లక్షల ప్రమాద బీమా వంటివి అందుతాయన్నారు. ఆయనతో పాటు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పోతుల సూరిబాబు, పెచ్చెట్టి నాగరాజు, ఇంటి ప్రసాద్, బొక్క సూరిబాబు, సిద్ధిరెడ్డి పండు, నిప్పులేటి బాబి, వర్ధనపు కాంతారావు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికునితో ముచ్చటిస్తున్న నిమ్మల

చంద్రబాబును ప్రజలు నమ్మరు : పివిఎల్

ప్రజాశక్తి - ఉండి

టిడిపి అధినేత చంద్రబాబును నమ్మే స్థితిలో ప్రజలు లేరని వైసిపి ఉండి ఎంఎల్ఎ అభ్యర్థి పివిఎల్ నరసింహరాజు అన్నారు. గురువారం సాయంత్రం మండలంలోని కోలమూరు, ఉప్పులూరు, ఉనుదుర్రు, యండగండి గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారాన్ని ఉద్దేశించి పివిఎల్ మాట్లాడారు. యువతకు నిరుద్యోగ భృతి పేరిట నెలకు రూ.3000 అందిస్తానని టిడిపి మేనిఫెస్టోలో పేర్కొందని, ఇదే హామీని గత మేనిఫెస్టోలో కూడా టిడిపి ఇచ్చిందని, ఎన్నికలకు ఆరు నెలల ముందు మాత్రమే నిరుద్యోగ భృతి హామీని నెరవేర్చిందని గుర్తు చేశారు. చంద్రబాబు అబద్ధపు హామీలను నమ్మే పరిస్థితిలో జనం లేరన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనకు పట్టం కట్టేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ బొక్కా వెంకటేశ్వర్లు, మండల ఎన్నికల పరిశీలకులు పాతపాటి వర్మ, నాయకులు ఆంజనేయరాజు, రమేష్‌రాజు పాల్గొన్నారు.

దోపిడీ ప్రభుత్వాన్ని తరిమేద్దాం

అంజిబాబుకు మద్దతుగా సినీనటుడు పృథ్వీరాజ్ ప్రచారం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ఈ దోపిడీ ప్రభుత్వాన్ని ప్రజలంతా తరిమికొట్టడం ఖాయమని సినీనటులు పృథ్వీరాజ్ అన్నారు. గురువారం భీమవరం పద్మాలయ థియేటర్ నుండి జనసేన ఎంఎల్ఎ అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు)కు మద్దతుగా డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు. నటరాజ్ థియేటర్ సెంటర్, శ్రీ వెంకటేశ్వరస్వామి వారి వీధి, ఉండి రోడ్డు, బొంబే స్వీట్స్ మీదుగా అంబేద్కర్ సెంటర్, ప్రకాశం చౌక్, బంగారం షాపులు, తాలూకా ఆఫీస్ సెంటర్, మావుళ్లమ్మ గుడి రోడ్డు, ఆదివారం బజార్, ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచి మీదుగా శిబిరం వరకు ప్రచారం నిర్వహించారు. భీమవరానికి పూర్వ వైభవం రావాలంటే జనసేన అభ్యర్థి అంజిబాబును గెలిపించాలని కోరారు. మరోసారి తనకు అవకాశం ఇస్తే భీమవరంను మరింత అభివృద్ధి చేస్తానని అభ్యర్థి పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. కార్యక్రమంలో జనసేన నేతలు చెన్నమల చంద్రశేఖర్, వబిలిశెట్టి రామకృష్ణ, బండి రమేష్‌కుమార్, మోకా శ్రీను, కత్తుల నీలేంద్ర, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న పృథ్వీరాజ్

టిడిపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : పితాని

ప్రజాశక్తి - పోడూరు

త్వరలో జరగనున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని టిడిపి ఆచంట ఎంఎల్ఎ అభ్యర్థి పితాని సత్యనారాయణ బూత్ కన్వీనర్లకు దిశా నిర్దేశం చేశారు. గురువారం గుమ్మలూరు గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మేనిఫెస్టోను కన్వీనర్లు ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించాలని కోరారు. వైసిపి అభ్యర్థి రంగరాజు డబ్బుతో గెలవాలని చూస్తున్నారని, ఐదేళ్లుగా ఆయన చేసిన అరాచకాలకు, దోపిడీలకు ప్రజలు విసుగు చెంది రంగరాజును సాగనంపడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, ఆర్.రమేష్ రాజు, దొంగ సూర్యప్రసాద్, వర్ధనపు రాజమణి, కుక్కల దుర్గారావు, పితాని సూర్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం వైసిపి నుంచి 30 మంది పితాని సమక్షంలో టిడిపిలో చేరారు.


మాట్లాడుతున్న పితాని సత్యనారాయణ

వైసిపితోనే లంక గ్రామాల అభివృద్ధి : చెరుకువాడ

ప్రజాశక్తి - ఆచంట

లంక గ్రామాల్లో తాగునీరు, విద్య, వైద్యం, రవాణా సౌకర్యాలు లేక ప్రజలు అవస్థలు పడే వారిని వైసిపి ప్రభుత్వంలో లంక గ్రామాలను అభివృద్ధి చేసి తీర్చిదిద్దామని వైసిపి ఆచంట ఎంఎల్ఎ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. గురువారం అయోధ్యలంక గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంకగ్రామాల్లో కులమత, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించామన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రకటించిన సంక్షేమ పథకాలు పేదల అభివృద్ధికి ఎంతో తోడ్పడుతాయన్నారు. ఉమ్మడి దోపిడీ కోసం టిడిపి బిజెపి జనసేన కుట్ర రాజకీయాలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కడలి వెంకట్ రెడ్డి, గొల్లపల్లి బాలకృష్ణ, సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, సతీష్, మహిళలు పాల్గొన్నారు.


అయోధ్యలంకలో ప్రచారం చేస్తున్న శ్రీరంగనాథరాజు

Format C-1

(for candidate to publish in Newspapers,TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: Abbaya Chowdary Kothari

Name of political party: Yuvajana Sramika Rythu Congress Party

(Independent candidates should write "Independent" here)

Name of Election: General Election 2024

*Name of Constituency: 64-Denduluru

I Abbaya Chowdary Kothari (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	Under Investigation	Cr.No.197/2018	U/I	341,323,506 r/w 34IPC Wrongful restraint, voluntary causing hurt, intimidation, common intention
2	Under Investigation	Cr.N0.30/2024	U/I	324 r/w 34 IPC Voluntarily causing hurt by dangerous weapon or means acts done by several persons in furtherance of common intention

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
1	NIL	NIL	NOT APPLICABLE
2	NIL	NIL	NOT APPLICABLE

Published by contesting candidate of 64 DENDULURU on behalf of Yuvajana Sramika Rythu Congress Party, **KOTHARI ABBAYA CHOUDHARY**

కొల్లేరు గ్రామాల్లో శివ ప్రచారం

ప్రజాశక్తి - ఆకివీడు

నియోజకవర్గంలో అసలైన ఎంఎల్ఎ అభ్యర్థిని తానేనని ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి, మాజీ ఎంఎల్ఎ వి.శివరామరాజు అన్నారు. గురువారం మండలంలోని కొల్లేరు తీర గ్రామాలైన పెదకాపవరం, చినకాపవరం, దండగర్ర, రాజులపేట, అప్పారావుపేట, గుమ్మలూరు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పలుచోట్ల గతంలో తాను చేసిన పనులు వివరిస్తూ మరోసారి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు.

టిడిపి కూటమితోనే అభివృద్ధి : మాధవనాయుడు

ప్రజాశక్తి - మొగల్తూరు

రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం టిడిపి కూటమితోనే సాధ్యమని మాజీ ఎంఎల్ఎ బండారు మాధవనాయుడు అన్నారు. కొత్తట గ్రామంలో జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా జనసేన ఎంఎల్ఎ అభ్యర్థి బొమ్మిడి నాయకర్‌తో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాధవనాయుడు మాట్లాడారు. వైసిపి పాలనలో అన్ని వర్గాల ప్రజలూ తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. జనసేన అభ్యర్థి నాయకర్‌ను, ఎంపీ అభ్యర్థి భూపతి రాజు శ్రీనివాస్ వర్మను గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో నాయకులు దంతులూరి నరేంద్ర, మాజీ వైస్ ఎంపిపి ఆంద్రాజు రామన్న, పండు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా నరసాపురం వాసి

ప్రజాశక్తి - నరసాపురం

రాష్ట్ర హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది కలిగినీడి చిదంబరం ఎన్నికయ్యారు. పట్టణంలోని చినమామిడిపల్లికి చెందిన ఆయన న్యాయవాది వృత్తి హైకోర్టులోనే చేపట్టారు. ఇప్పటికి మూడుసార్లు కౌన్సిల్ సభ్యునిగా పని చేశారు. మూడు దశాబ్దాలకు పైబడి అత్యున్నత సేవలు అందిస్తూ న్యాయవాది వృత్తిలో పేరు ప్రఖ్యాతులు సాధించారు. చిదంబరం హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా ఆయన స్వస్థలం చినమామిడిపల్లిలో ప్రజలు సంబరాలు జరుపుకున్నారు. చిదంబరంకు పట్టణ ప్రముఖులు, నర్సాపురం బార్ అసోసియేషన్, న్యాయవాదులు తదితరులు అభినందనలు తెలిపారు.

పోలింగ్ కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

పోలింగ్ కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వై.భవానీశంకరి తెలిపారు. గురువారం నూజివీడులో ఆమె మాట్లాడుతూ 286 పోలింగ్ కేంద్రాల్లో గత ఎన్నికల్లో 60 ప్రాంతాలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించినట్లు తెలిపారు. మొత్తం 143 కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్, అదనపు పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. 109 మందికి ఇంటి వద్దే బ్యాలెట్ వినియోగించే ఏర్పాటు చేశామని తెలిపారు.

జోరుగా సూర్యచంద్రరావు ప్రచారం

కుక్కునూరు : మండలంలోని పోలవరం నియోజకవర్గం ఇండిపెండెంట్ అభ్యర్థి సూర్యచంద్రరావు కార్యకర్తలతో కలిసి జోరుగా ప్రచారం నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో కార్లతో ర్యాలీ నిర్వహించారు. గ్యాస్ పొయ్యి గుర్తుపై మన ఓటు వేసి గెలిపించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లంకల రాజు, ప్రసాద్, సురేష్, శ్రీను పాల్గొన్నారు.

'పోస్టల్' ఓటుకు నోటు..!

(మొదటి పేజీ నుంచి)

ఎంఎల్ఎలకే దాదాపు టిక్కెట్లు ఇచ్చిన పరిస్థితి నెలకొంది. దీంతో గడిచిన ఐదేళ్లలో ఉద్యోగుల పట్ల తమ ఎంఎల్ఎ సానుకూలంగా వ్యవహరించారని, ఓటు తమకే వేయాలని వైసిపి నాయకులు ఉద్యోగ ఓటర్లకు చెబుతుండగా, ఉద్యోగులకు పిఆర్‌సి, సిపిఎస్, డిఎలు పెండింగ్ వంటి అనేక సమస్యలతో వైసిపి ప్రభుత్వం తీవ్ర ఇబ్బంది పెట్టిందని తమకే ఓటువేయాలని టిడిపి కూటమి నాయకులు చెబుతున్న పరిస్థితి నెలకొంది. దీంతో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌పై తీవ్ర ఉత్కంఠ కొనసాగుతోంది. ఉద్యోగ ఓటర్లు ఎటువైపు ఉంటారో వేచిచూడాలి. పోస్టల్ బ్యాలెట్ ఓటర్లకు డబ్బు పంపిణీ వ్యవహారం చూస్తే పోలింగ్‌కు ముందు సాధారణ ఓటర్లకు పెద్దఎత్తున డబ్బు పంపిణీ చేసే అవకాశం స్పష్టంగా కన్పిస్తోంది.

పింఛన్ కోసం పడిగాపులు..

(మొదటి పేజీ నుంచి)

చోటుచేసుకుంది. చింతలవల్లి గ్రామానికి చెందిన పల్లిపాము చెంచయ్య (85) పెన్షన్ సొమ్ము తీసుకోవడానికి బ్యాంకు వద్దకు బయల్దేరాడు. మార్గమధ్యంలో వడగాల్పు, ఎండ వేడిమి తట్టుకోలేక రోడ్డుపై పడటంతో తలకు బలమైన గాయమైంది. స్థానికులు వెంటనే సమీప ఆర్ఎంపి వద్దకు తీసుకెళ్లి చికిత్స చేయించారు. మండలంలోని 16 గ్రామాల్లో వృద్ధాప్య, వితంతు పింఛన్‌దారులు బ్యాంకుల వద్ద పడిగాపులు పడుతున్నారు.

కౌంటింగ్ ఏర్పాట్ల పరిశీలన

(మొదటి పేజీ నుంచి)

ఇవిఎంలు భద్రపర్చే స్ట్రాంగ్ రూమ్‌లు, మైక్రో అబ్జర్వర్లు వేచి ఉండే గదులు, భోజన స్టాల్స్, కౌంటింగ్ హాలులో సీసీ కెమెరాల ఏర్పాట్లు, మీడియా సెంటర్ ఏర్పాటు, పోస్టల్ బ్యాలెట్స్ కౌంటింగ్ హాలు, కౌంటింగ్ హాలులో ఆర్ఒలు ఉండే స్థలం, రిజల్ట్స్ బోర్డు ఏర్పాటు, పోలీస్ కంట్రోల్ రూమ్ తదితర ఏర్పాట్లను కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పరిశీలకులకు చూపించి వివరించారు. ఈ సందర్భంగా పరిశీలకులు మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రం ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. వారి వెంట డిఆర్ఒ డి.పుష్పమణి, డిఎస్‌పి శ్రీనివాస్, ఆర్ఒలు, సర్వే శాఖ ఎడి పి.లక్ష్మణరావు, కలెక్టరేట్ ఎఒ కాశీ విశ్వేశ్వరరావు, పోలీస్ అధికారులు ఉన్నారు.

Format C-1

Declaration about criminal cases:

(As per the judgment dated 25th September 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: ARIMILLI RADHA KRISHNA
S/o Chakradhararao, 20-176, Maha Lakshmi Cheruvu, Road, Beside AVR and Co Rice Mill, Velpur.

Name of political party : TELUGU DESAM PARTY

Name of Election : Andhra Pradesh State Legislative Assembly-2024 (General)

Name of Constituency : No.61-TANUKU ASSEMBLY CONSTITUENCY

I **ARIMILLI RADHA KRISHNA**, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and Dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	Not Applicable	Cr.No.186/2023 Tadepalligudem Town PS	Under investigation	**U/S 142, 341, 323, 188 r/w 149 IPC** It is alleged that myself and others conducted nirasana programme at Tadepalligudem regarding arrest of Ex CM Sri Nara Chandra Babu Naidu
2	Not Applicable	Cr.No.187/2023 Tadepalligudem Town PS	Under investigation	**U/S 143, 341, 188 r/w 149 IPC** It is alleged that myself and others conducted nirasana programme at Tadepalligudem regarding arrest of Ex CM Sri Nara Chandra Babu Naidu
3	Not Applicable	Cr.No.191/2023 Tanuku Town PS	Disposable by Bindover	**U/S 151 Cr.P.C** It is alleged that myself and others conducted nirasana programme at Tanuku Town Narendra Centre regarding arrest of Ex CM Sri Nara Chandra Babu Naidu
4	Not Applicable	Cr.No.193/2023 Tanuku Town PS	Disposable by Bindover	**U/S 151 Cr.P.C** It is alleged that myself and others conducted nirasana programme at Tanuku Town Narendra Centre regarding arrest of Ex CM Sri Nara Chandra Babu Naidu.
5	Not Applicable	Cr.No.37/2024 Tanuku Town PS	Under investigation	**U/S 186, 353, 143, r/w 149 IPC** It is alleged that myself and others conducted Dharna programme at Tanuku Municipal office regarding TDP flex banners removal in Tanuku Town.
6	Not Applicable	Cr.No.55/2020 Tanuku Rural PS	Disposable by Bindover	**U/S 151 Cr.P.C** It is alleged that myself and others conducted rally programme at Tanuku without following Covid-19 guidelines and violating Covid-19 rules and raised slogans against the government.
7	Not Applicable	Cr. No 57/2020 Tanuku Rural PS	Disposable by Bindover	**U/S 151 Cr.P.C** It is alleged that myself and others conducted rally programme at Tanuku without following Covid-19 guidelines and violating Covid-19 rules and raised slogans against the government.

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
	Not Applicable	Not Applicable	Not Applicable

* In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/- ARIMILLI RADHA KRISHNA

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

పాలకొల్లు: ఈనెల 3వ తేదీన విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని విద్యుత్ శాఖ పట్టణ ఎఇ బాబ్జి తెలిపారు. నరసాపురం నుంచి పాలకొల్లు వచ్చు 33 కేవీ లైన్ మరమత్తులు చేపడుతున్నట్లు తెలిపారు. పాలకొల్లు ఇండోర్ సబ్ స్టేషన్ పరిధిలోని శ్రీరాంపేట బిఆర్ఎమ్‌విహెచ్ స్కూల్, వీవర్స్ కాలనీ, బెత్లహెంపేట, బస్సు స్టాప్ ఏరియా, బ్యాంకు కాలనీ, సబ్ రిజిస్టర్ ఆఫీస్ తదితర ప్రాంతాల్లో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని, కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా ఆయన కోరారు.

నరసాపురం : ఈనెల 3, 4 తేదీల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని జంగారెడ్డిగూడెం డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.రాధాకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

యలమంచిలి: మండలంలోని కాజా 33/11 కేవీ సబ్ స్టేషన్‌లో మెయింటెన్స్ పనుల చేయాల్సి ఉన్నందున నరసాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.సురేష్ కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు యలమంచిలి ఎఇ డి.రాజీవ్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఆచంట: 33 కేవీ పెనుగొండ-వల్లూరు ఫీడర్ లైన్స్ మెయిన్ టెయిన్స్, ఆచంట సబ్ స్టేషన్‌లో మరమత్తుల నిమిత్తం చెట్ల కొమ్మలు, ఆకులు తొలగింపు కారణంగా ఆచంట మండల పరిధిలో ఉదయం 6.30 నుంచి 9 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయునట్లు నరసాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బిసురేష్ కుమార్ గురువారం తెలిపారు.

బొలిశెట్టి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

స్థానిక ఐదవ వార్డ్‌లో జనసేన నియోజకవర్గ ఎంఎల్‌ఎ అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో ఉన్న సమస్యలపై ధ్వజమెత్తారు. ఈ వైసిపి ప్రభుత్వం వచ్చిన ఐదు సంవత్సరాల్లో వీధిలైట్లు, మంచినీటి వ్యవస్థపై అభివృద్ధి దిశగా ఆలోచించలేదన్నారు. తాను చైర్మన్‌గా ఉన్నప్పుడు ఇక్కడి ప్రజలకు వేసవికాలంలో ఎప్పటికప్పుడు వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేశామన్నారు. వచ్చే ఎన్నికల్లో గాజు గ్లాస్‌పై ఓటు వేసి తనని గెలిపించాలని కోరారు. కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

'రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు అవసరం'

ఆకివీడు: గత ఐదు సంవత్సరాల నుంచి జగన్ పాలనలో రాష్ట్రం వెనక్కు వెళ్లిందని, మరొకసారి అవకాశం ఇస్తే వారికి మరింత తేరుకోలేనంత వెనక్కి వెళుతుందని టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి కనుమూరి రఘురామరాజు అన్నారు. గత రెండు రోజులుగా ఆయన మండలంలో పలుచోట్ల పర్యటించారు. స్వగ్రామం అయిభీమవరం, తాళ్లకోడు, జగనన్న కాలనీ, కుప్పనపూడి, అజ్జమూరు గ్రామాలలో ఆయన పర్యటించారు. టిడిపిని గెలిపిస్తే చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని బహుముఖంగా అభివృద్ధి చేస్తారని తెలిపారు.

నేటి నుంచి హోమ్ ఓటింగ్

ఉంగుటూరు: ఉంగుటూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో హోమ్ ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్న 223 మంది తమ ఓటుహక్కు వినియోగించుకునేందుకు 8 బృందాలను ఏర్పాటు చేసినట్లు రిటర్నింగ్ అధికారి ఖాజావలీ తెలిపారు. ఫారం 12డి నందు అర్జీ చేసుకున్న 223 మందికి హోం ఓటింగ్ సౌకర్యం కల్పించడమైందన్నారు. మొదటి విడతలో ఈనెల 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు అర్జీ చేసుకున్న వారి ఇంటి వద్దకు వెళ్లి ఓటు వేసుకునే సౌకర్యం కల్పిస్తారన్నారు. మిగిలిన వాళ్లకు 8, 9 తేదీల్లో హోం ఓటింగ్ కల్పించనున్నామన్నారు.

ఉండి: మూడు రోజులపాటు నిర్వహించే హోం ఓటింగ్‌ను వృద్ధులు, వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని ఉండి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ సివి ప్రవీణ్ ఆదిత్య గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

'కూటమిదే విజయం'

ప్రజాశక్తి - చింతలపూడి

2024 ఎన్నికల్లో ఉమ్మడి కుటమీయే విజయం సాధిస్తుందని, రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి జరగాలంటే ఉమ్మడి కూటమి రావాలని వంగవీటి రాధా, టిడిపి నియోజవకర్గ ఎంఎల్‌ఎ అభ్యర్థి సొంగా రోషన్ కుమార్ అన్నారు. చింతలపూడి మండలంలో పలుచోట్ల ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఎ గంటా మురళీ పాల్గొన్నారు.

మహిళలకు, విద్యార్థినులకు జీవన నైపుణ్యాలు తప్పనిసరి

తాడేపల్లిగూడెం: జీవితంలో రాణించాలంటే మహిళలు, విద్యార్థినులు వివిధ రకాల జీవన నైపుణ్యాలను అలవర్చుకోవాలని ఐజెయు జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్ అన్నారు. ఆదర్శ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ నిర్వహించిన ముప్పై రోజుల ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్, కుట్టు శిక్షణా కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు సర్టిఫికెట్ల ప్రధాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గురువారం సంస్థ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి ఆదర్శ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రొక్కాల నాగబుజ్జి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డి.సోమసుందర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో భాషా నైపుణ్యాలు లేకపోతే ఉద్యోగాలు, ఉపాధి పొందటం కష్టం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు, ఆదర్శ కార్యదర్శి రొక్కాల ఆశీర్వాదం మాట్లాడారు. అనంతరం శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

ఫ్లైయ్ ఓవర్ నిర్మాణం పూర్తి చేయిస్తా

కనుమూరి రఘురామకృష్ణంరాజు

ఉండి: గత నాలుగు సంవత్సరాలుగా ఉండిలో నిలిచిపోయిన ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయించి, వాహనదారుల కష్టాలను తీరుస్తామని ఉండి టిడిపి అభ్యర్థి కనుమూరు రఘు రామకృష్ణంరాజు అన్నారు. గురువారం సాయంత్రం ఉండి మండలం వాండ్రం, చినపుల్లేరు, పెదపుల్లేరు, కలిసిపూడి, చెరుకువాడ, అర్తమూరు గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షులు కరిమెరక నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఆక్వా సాగుకు నిలయమైన ఉండి నియోజకవర్గంలో నేడు ఆక్వా సాగు పూర్తిగా సంక్షోభంలో పడిందని, తనను ఎంఎల్‌ఎగా గెలిపిస్తే ఆక్వా రైతుల సమస్యలను పరిష్కరించి, వారికి అవసరమైన ఆక్వా యూనివర్సిటీని సైతం నియోజకవర్గంలో నెలకొల్పేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

మానవత ఆధ్వర్యాన పలు సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి - భీమడోలు

స్వచ్ఛంద సంస్థ మానవత భీమడోలు శాఖ ఆధ్వర్యంలో గురువారం పలు సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు శాఖ చైర్మన్ గుళ్ళ నూకరాజు తెలిపారు. దీనిలో భాగంగా భీమడోలులోని అంగన్వాడీ కేంద్రానికి పుస్తకాలు, ఇతరాలు భద్రపరచుకునేందుకు బీరువా ఒకటి అందజేశామన్నారు. ఇదేవిధంగా భీమడోలు ఇందిరా కాలనీకి చెందిన రెండు వికలాంగుల కుటుంబాల వారికి కుటుంబ పోషణ కష్టంగా ఉన్నందున వారిని ఆదుకునేందుకు నెల రోజులకు సరిపడా నిత్యావసర వస్తువులు, బియ్యం అందజేశామన్నారు. పూళ్ళ గ్రామంలో అనారోగ్య కారణాలతో ఇబ్బందిపడుతున్న ఇంటర్ విద్యార్థిని ఒకరికి చికిత్స కోసం రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని ఇచ్చామన్నారు. అదే గ్రామానికి చెందిన రెండు నిరుపేద కుటుంబాలకు పోషణ కోసం నెలవారీ రేషన్‌ను వారి నివాస గృహాలకు వెళ్లి పంపిణీ చేశామ తెలిపారు.

పోలవరంలో రాజ్యలక్ష్మి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - పోలవరం

మండలంలోని గూటాల, మహాలక్ష్మి దేవిపేట, కొత్త పట్టిసీమ, ఎల్ఎన్‌డి పేట గ్రామపంచాయతీల్లో వైసిపి పోలవరం నియోజకవర్గ ఎంఎల్‌ఎ అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి, తెల్లం బాలరాజు గడపగడపకూ తిరుగుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ ప్రచారం సాగించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బుగ్గ మురళీకృష్ణ, ఏలూరు జిల్లా ఎంపిపిల సంఘం అధ్యక్షులు, పోలవరం ఎంపిపి సుంకర వెంకటరెడ్డి, జెడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచ్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

భీమవరం కోసం మంత్రి పదవిని త్యాగం చేశా..

ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్

భీమవరం: భీమవరం జిల్లా కేంద్రం చేయడం కోసం మంత్రి పదవిని సైతం త్యాగం చేశానని ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. తన స్వలాభం కంటే భీమవరం అభివృద్ధి ముఖ్యమని భావించానని, ప్రజల ఆశీస్సులు ఉంటే మంత్రి పదవి ఎప్పుడైనా వస్తుందన్నారు. గురువారం భీమవరం పట్టణంలోని 11, 12, 13, 14, 15, 24 వార్డుల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా వార్డుల్లోని ఇంటింటికీ వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. ఆయా వార్డుల్లోని ప్రజలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.

ఎంపిటిసికి పలువురు పరామర్శ

పెనుమంట్ర: మండల కేంద్రం పెనుమంట్ర వైసిపి ఎంపిటిసి-1 చింతపల్లి మంగాదేవి భర్త, వైసిపి నాయకుడు చింతపల్లి సత్యనారాయణ బుధవారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందారు. గురువారం ఉదయం మాజీ మంత్రి, ఆచంట ఎంఎల్‌ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు, ఎంసిసి కర్రి వెంకట నారాయణ(వాసు) రెడ్డి, జెడ్‌పిటిసి కర్రి గౌరీశుభాషిణి వేణుబాబు, ఎఎంసి చైర్మన్ వెలగల వెంకటరమణ(మిస్సమ్మ), పెనుమంట్ర సర్పంచి తాడిపర్తి ప్రియాంక, తేతలి సుధీర్ రెడ్డి వారి నివాసంలో పరామర్శించారు.

టిడిపి మేనిఫెస్టోపై హర్షం

ప్రజాశక్తి - నరసాపురం

ఆంధ్రప్రదేశ్‌ని స్వర్ణాంధ్రప్రదేశ్ చేసే దిశగా టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత కలిసి రూపొందించిన ఉమ్మడి మెనిఫెస్టోకి ధన్యవాదాలు తెలుపుతూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డా.శిరిగినీడి రాజ్యలక్ష్మి పాలాభిషేకం చేశారు.

ఎపికి ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యం

ఏలూరు టౌన్: విభజన ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇచ్చి ఆదుకునే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని, ప్రజలందరూ కాంగ్రెస్‌కి మద్దతు పలకాలని కాంగ్రెస్ దెందులూరు నియోజకవర్గం ఎంఎల్‌ఎ అభ్యర్థి ఆలపాటి నరసింహామూర్తి కోరారు.

CHANGE OF NAME

I, **KATIKA JOSHI BABU** (Old Name) S/o.**KATIKA GANGADHAR**, R/o.D.No.4-48 KPR Colony, Polamuru, Penumantra Mandal, West Godavari District, Change of my name from **KATIKA JOSHI BABU** (Old Name) to **KATIKA KISHORE KUMAR** (New Name) hence forth I am being called as **KATIKA KISHORE KUMAR** for all puposes.

FORMAT C-1

Declaration about Criminal Cases

(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation& Ors. Vs. Union of India & Anr.)

Name and Address of candidate : **VETUKURI VENKATA SIVARAMA RAJU**

Name of political party : **ALL INDIA FORWARD BLOG**

Name of Election : **Legeslative Assembly General AP May-2024**

* Name of Constituency : **60-UNDI**

I, **VETUKURI VENKATA SIVARAMA RAJU,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

S.No.		Cr.No.	Sec. of Law	State of the Case
1.	UNDI P.S	276/2022	188, 341, 353, 332, 143, 144, 147, 148, R/W 149 IPC and Sec 32 of the Police Act. 1861 of Undi P.S	Case is under Investigation (CC No is awaited)
2.	UNDI P.S	277/2022	188, 341, 143, R/W 149, IPC of UNDI P.S	Case is under Investigation
3.	Kalla P.S	101/2024	188, 143, 290 R/W 149 IPC of Kalla P.S	Case is under Investigation
4.	Palakoderu P.S.	110/2024	U/S 188, 143, 290 R/W 149 IPC and 341 IPC of Palakoderu P.S	Case is under Investigation

Published by contesting candidate of 60 UNDI on behalf of All India Forward Blog **VETUKURI VENKATA SIVARAMA RAJU**

మాట్లాడుతున్న సోమరాజు

ఉపాధి కూలీలకు పనిముట్లు ఇవ్వాలి : వ్యకాస

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం రూరల్

ఉపాధి హామీ పనులకు సంబంధించి కొత్త గ్రూపులకు తక్షణమే పనిముట్లు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కండెల్లి సోమరాజు డిమాడ్ చేశారు. ఉపాధి పనుల పర్యటనలో భాగంగా గురువారం మండలంలోని నీలాద్రిపురంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా కూలీల సమస్యలు తెలుసుకుని సోమరాజు మాట్లాడారు. ఇటీవల కాలంలో కొత్త గ్రూపుల్లో పనిముట్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వారికి పనిముట్లు ఇవ్వాలని డిమాడ్ చేశారు. మంచినీళ్లకు ఇచ్చే డబ్బులు కూడా అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు శశికాంత్

రిటైర్డ్ ఎంప్లాయీస్ ఆధ్వర్యాన వైద్యశిబిరం

ప్రజాశక్తి - భీమవరం

రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ భీమవరం యూనిట్ ఆధ్వర్యంలో అసోసియేషన్ భవనంలో గురువారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. హైదరాబాద్ స్టార్ హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ జి.శశికాంత్ వైద్య సేవలు అందజేశారు. ఈ క్యాంపులో ఆర్థోపెడిక్ సమస్యలతో బాధపడుతున్న సుమారు 50 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. భీమవరం ఒమిక్స్ ల్యాబ్ ఆధ్వర్యంలో ఉచితంగా బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌టిఐఒ రవివర్మ, పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎస్ఎన్.రాజు, మండల యూనిట్ ప్రధాన కార్యదర్శి పి.సీతారామరాజు, కోశాధికారి సూర్యనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి భాస్కరరావు, యుజిసి పాండురంగరాజు, చంద్రరావు, జయరాజు, వెంకట్ పాల్గొన్నారు.

తనిఖీల్లో రూ.99,997 నగదు సీజ్

ప్రజాశక్తి - ముదినేపల్లి

చెక్‌పోస్ట్ వద్ద తనిఖీల్లో ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న నగదును సీజ్ చేసినట్లు చెక్‌పోస్టు ఇన్‌ఛార్జి కె.రమణబాబు గురువారం తెలిపారు. మండవల్లి మండలం కానుకొల్లుకు చెందిన పులకుర్తి సత్యనారాయణ ప్రసాద్ (60) గుడివాడలో మినుము వ్యాపారానికి సంబంధించి లావాదేవీలు ముగించుకుని బుధవారం రాత్రి మోటాఉ సైకిల్‌పై ఇంటికి బయలుదేరాడు. మండలంలోని పెదపాలపర్రు చెక్‌పోస్ట్ వద్ద తనిఖీల్లో ప్రసాద్ వద్ద రూ.99,970 నగదు ఉన్నట్లు గుర్తించారు. దీనికి సంబంధించి ఎలాంటి ఆధారాలూ సదరు వ్యక్తి చూపించకపోవడంతో ఆ నగదును సీజ్ చేసినట్లు రమణబాబు తెలిపారు.

పగలు ఎండ.. రాత్రి మంచు

వాతావరణంలో వినూత్న మార్పులు

ప్రజాశక్తి - ఆకివీడు

ఓపక్క పగటి వేళల్లో భయంకరమైన ఎండకు ప్రజలు తట్టుకోలేక ఇళ్ల నుండి బయటకు వచ్చే పరిస్థితి కన్పించడం లేదు. అయితే ఇక్కడ మరో విచిత్రం రాత్రి కూడా ఇళ్లలోంచి బయటకు వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. పగలు ఎండ మాడు పగులగొడుతుంటే రాత్రి వేళల్లో కురుస్తున్న మంచు బెంబేలెత్తిస్తోంది. మరో 20 రోజుల్లో రోహిణి కార్తె రానున్న తరుణంలో ముందుగానే ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి. అదే సమయంలో రాత్రి వేళల్లో భారీస్థాయిలో మంచు కురుస్తుండటం అందరినీ విస్మయపరుస్తోంది. వాతావరణంలో వినూత్న మార్పులతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు.

ఉదయం ఏడు గంటలకు కురుస్తున్న మంచు

28న ఆలిండియా చెస్ టోర్నమెంట్

ప్రజాశక్తి - నరసాపురం

మాస్టర్స్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో సెవెంత్ నూలి సాయి మెమోరియల్ ఆలిండియా ఓపెన్ చెస్ పోటీలు ఈ నెల 28న నరసాపురంలోని అల్లూరి సత్యనారాయణరాజు సాంస్కృతిక కేంద్రంలో నిర్వహించనున్నట్లు అకాడమీ ప్రెసిడెంట్, బిజిబిఎస్ ఉమెన్స్ కాలేజీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నూలి శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఆచంట ఎంఎల్ఎ చెరుకువాడ రంగనాథరాజు క్యాంపు కార్యాలయంలో దీనికి సంబంధించిన బ్రోచర్‌ను ఆయన చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా రంగరాజు మాట్లాడుతూ ఇటువంటి పోటీలు నిర్వహించడం హర్షణీయమన్నారు. శ్రీనివాస్ మాట్లాడుతూ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు రూ.64 వేలు నగదు బహుమతి, మెమెంటోలు, ప్రశంసాపత్రాలు అందిస్తామని తెలిపారు. మాస్టర్ చెస్ అకాడమీ ఛైర్మన్ సిహెచ్‌ఆర్‌కె.వర్మ మాట్లాడుతూ ఈ పోటీలకు సుమారు ఆరు రాష్ట్రాల నుండి సుమారు 500 మంది క్రీడాకారులు విచేస్తున్నారని, పోటీలు రాపిడ్ విధానంలో జరుగుతాయని అన్నారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఎపిసిఎ.ఇన్ వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. క్రీడాకారులకు ఉచిత భోజన సదుపాయం ఉందని తెలిపారు. కార్యక్రమంలో యోగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చెరుకువాడ నరసింహారాజు తదితరులు పాల్గొన్నారు.



బ్రోచర్ విడుదల చేస్తున్న రంగనాథరాజు

నిబంధనల మేరకే అభ్యర్థుల ఖర్చు ఉండాలి

వ్యయ పరిశీలకులు పీయూష్ శుక్లా

ప్రజాశక్తి - భీమవరం

ఎన్నికల సంఘం నియమ నిబంధనలు అనుసరించి అభ్యర్థుల ఖర్చులు ఉండాలని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఖర్చు చేసే ప్రతి రూపాయీ ఎప్పటికప్పుడు నమోదు చేయాలని నరసాపురం పార్లమెంటు నియోజకవర్గ వ్యయ పరిశీలకులు పీయూష్ శుక్లా అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో నరసాపురం ఎంపీ స్థానానికి పోటీలో ఉన్న 21 మంది అభ్యర్థుల ప్రచారాలకు సంబంధించి వ్యయాల రిజిస్టర్లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించి పలు సూచనలు అందజేశారు. ప్రచారంలో చేసే ఖర్చులను షాడో బృందాలు, ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలు ప్రసారం చేయడం సంబంధిత అభ్యర్థి ప్రచార ఖర్చులో వాటిని లెక్కిస్తామన్నారు. అన్ని రాజకీయ పార్టీలూ ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి వ్యవహరించాలన్నారు. జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ ప్రకారం పార్టీల అభ్యర్థులు నడుచు కోవాలన్నారు. పార్టీలు అభ్యర్థులు ముందస్తుగా సువిధ యాప్ ద్వారా అనుమతులు తీసుకుని సమావేశాలు, ర్యాలీలు తీసుకుని నిర్వ హించాలన్నారు. కరపత్రాల, పోస్టర్లు, ఫ్లెక్సీలు ముద్రించినట్లు ప్రింటర్, ప్రచురణ కర్తలు ఎన్నికల ప్రాతినిధ్య చట్ట ప్రకారం నిబంధనలు పాటించాలన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన ఖర్చును మాత్రమే చేయాలని, నిబంధనలను అతిక్రమించి ఎక్కువ ఖర్చును చేసినట్లయితే అనర్హత వేటు పడుతుందని, పోటీలో ఉన్న ప్రతి అభ్యర్థీ గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యయ పరిశీలకుల సహాయకులు, పోటీలో ఉన్న అభ్యర్థులు, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

రిజిస్టర్లను పరిశీలిస్తున్న నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు శుక్ల

6న బుట్టాయగూడెంలో బహిరంగ సభ

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి

ప్రజాశక్తి - టి.నరసాపురం

ఈ నెల 6న పోలవరం నియోజకవర్గంలోని బుట్టాయగూడెంలో సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో తలపెట్టిన బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని అల్లూరి సీతారామరాజు నగర్‌లో మడకం సుధారాణి అధ్యక్షతన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథి రవి మాట్లాడుతూ బుట్టాయగూడెంలో ఈ నెల ఆరో తేదీన సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ ఉమ్మడి కూటమి అభ్యర్థులు ఆయా పార్టీల జిల్లా నాయకులతో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు మండలంలోని నాయకులు, కార్యకర్తలు, అబి మానులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సిపిఎం నాయ కులు తుమ్మల సత్యనారాయణ, రాజమండ్రి దానియేలు, అనుమోలు మురళి, మడకం కుమారి, వి.లక్ష్మి, బరగడ కుమారి పాల్గొన్నారు.

పాలకొల్లు కళాకారులకు 'దాసరి' పురస్కారాలు

ప్రముఖ సినీ నిర్మాత తుమ్మలపల్లి రామ సత్యనారాయణ

ప్రజాశక్తి - పాలకొల్లు

దర్శకరత్న దాసరి నారాయణరావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రముఖ సినీ నిర్మాత తుమ్మలపల్లి రామ సత్యనారాయణ హైదరాబాద్ ప్రసాద్ కలర్ ల్యాబ్‌లో దాసరి ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవం బుధవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకొల్లుకు చెందిన పట్టణ నటీనట సంక్షేమ సమాఖ్య గౌరవాధ్యక్షులు వంగా నరసింహారావు, అధ్యక్షులు కత్తుల రామ్మోహన్, పాలకొల్లు కళా పరిషత్ ప్రధాన కార్యదర్శి మానాపురం సత్యనారాయణలకు దాసరి ప్రతిభా పురస్కారాలను ప్రముఖ సినీ నటుడు మురళీమోహన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ నాటకరంగం నుంచి సినిమా రంగంలోకి వచ్చి ఎంతోమంది ఉన్నత స్థాయికి చేరుకున్నారన్నారు. నాటిక రంగానికి పుట్టినిల్లు పాలకొల్లులోని కళాకారులకు దాసరి పురస్కారాలను అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సినీ ప్రముఖులు సుమన్, జెడి.చక్రవర్తి, సత్యం రాజేష్, తమ్మారెడ్డి భరద్వాజ, సి.కళ్యాణ్, రేలంగి నరసింహారావు, కవిత, రోజా రమణి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఉద్యమ ఊపిరి రామిరెడ్డి

వర్ధంతి సభలో యుపిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి

ప్రజాశక్తి - భీమవరం

ఉపాధ్యాయ ఉద్యమ ఊపిరి దాచురి రామిరెడ్డి అని యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి అన్నారు. స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో రామిరెడ్డి 8వ వర్ధంతి సభ గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కోశాధికారి పట్టాభిరామయ్య అధ్యక్షతన నిర్వహించిన సభలో గోపీమూర్తి మాట్లాడుతూ రామిరెడ్డి ఎంఎల్‌సిగా ఉపాధ్యాయ, ప్రజా సమస్యలపై మండలిలో గళమెత్తారన్నారు. యుటిఎఫ్ వ్యవస్థాపకుల్లో ఈయన ఒకరని గుర్తు చేశారు. సమరశీల పోరాటాలు నడవడమే కాకుండా, ఒక్కరోజు సమ్మెతో ఆనాటి ముఖ్యమంత్రి ఎన్‌టి.రామారావును ఒప్పించి రీగ్రూపింగ్ స్కేల్స్‌పై ఆధారపడిన ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కేల్ తేవడంలో ఆయన దూరదృష్టి నాయకత్వ లక్షణంతోపాటు సమయ స్ఫూర్తి కన్పిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు జి.రామకృష్ణంరాజు, సిహెచ్.కుమారబాబ్జి, జెవివి జిల్లా అధ్యక్షులు సిహెచ్.ప్రసాదరావు, నాయకులు జి.అబ్రహం, బి.నాగబాబు, విఎస్‌పి.శ్రీనివాస్, కె.వామనమూర్తి, జివి.మురళీధర్, కె.రవిచంద్ర కుమార్, ఎం.శివరామరాజు, ఎ.లక్ష్మీనారాయణ, కె.సత్యనారాయణ పాల్గొన్నారు.

నరసాపురం: అర్ధ శతాబ్దం పాటు ఉపాధ్యాయ ఉద్యమమే ఊపిరిగా, పోరాటాలే జీవితంగా రామిరెడ్డి పనిచేశారని యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు ఎం.మార్కండేయ అన్నారు. పట్టణంలో యుటిఎఫ్ కార్యాలయం వద్ద రామిరెడ్డి వర్ధంతి సభ నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి.కృష్ణకుమారి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు స్వామి, నేతలు ఎన్‌వి.సత్యనారాయణ, ఎస్.అజయ్‌కుమార్, పి.మాణిక్యాలరావు, పి.శాంసన్, యు.రాజశ్రీ, ఎన్.విజయ్‌కుమార్, విడి.రాజేశ్వరి, గాంధీ, ఎం.సుధీర్, తానేశ్వరరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

భీమవరం: రామిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నేతలు